క్లుప్తంగా

బడుల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు



మోపాల్(నిజామాబాద్‌రూరల్): వచ్చే విద్యా సంవత్సరం నాటికి ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతుందని ఎంపీడీవో లింగం నాయక్ తెలిపారు. మండలకేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో సోమవారం ఆయన హెచ్‌ఎంలతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. మండలంలోని 29 స్కూళ్లకు మన ఊరు – మన బడి నుంచి వివిధ పనులకుగాను రూ.కోటీ 35లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. పనులు చేపట్టడం కోసం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటుచేశామన్నారు. పీఆర్ ఏఈ ప్రవంతి, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి



డిచ్‌పల్లి: వేసవిలో భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయని, గ్రామాల్లో తాగునీటి సమస్యలు రాకుండా గ్రామ ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి, జిల్లా కార్మికశాఖ అధికారి యోహాన్ సూచించారు. డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం గ్రామ ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా యోహాన్ మాట్లాడుతూ.. గ్రామాలు, తండాల్లో తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఈఈ ధర్మేందర్, ఎంపీవో శ్రీనివాస్ గౌడ్, అన్ని గ్రామాల స్పెషల్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి మాలల మద్దతు



నిజామాబాద్‌నాగారం: కాంగ్రెస్ పార్టీకి మాలల మద్దతు ఉంటుందని జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ఆనంపల్లి ఎల్లయ్య పేర్కొన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తున్న విధానాలను జిల్లా మాల మహానాడు హర్షిస్తుందన్నారు. మాలలందరు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉండాలని కోరారు. నాయకులు నంది వినయ్, కిష్టయ్య, గంగాధర్, అల్జాపూర్ నాగారావు, నారాయణ, దయానంద్, సోలంకి, రాజు, రవి, సురేష్‌లు పాల్గొన్నారు.

రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే అమలు చేయాలి



ఖలీల్‌వాడి: అంగన్‌వాడీ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని తెలంగాణ అంగన్‌వాడీ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం కలెక్టరేట్‌లో ఏవో ప్రశాంత్‌కు వినతిపత్రం అందజేశారు. సీఐటీయు జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. యూనియన్ ప్రతినిధులు స్వర్ణ, చంద్రకళ, వాణి, శివ రాజమ్మ, విజయ, గోదావరి, గంగాధర్ పాల్గొన్నారు.

పరీక్షల సమయం మార్చాలి



నిజామాబాద్ అర్బన్: పాఠశాల విద్యార్థులకు నిర్వహించనున్న సమ్మేటివ్ టు పరీక్షల సమయం మార్పులు చేయాలని ట్రస్మా జిల్లా కార్యవర్గం సభ్యులు కోరారు. ఈమేరకు సోమవారం వారు జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. 8వ తరగతి బయో సైన్స్ పరీక్ష మధ్యాహ్నం నిర్వహిస్తుండడంతో ఎండల తీవ్రతతో విద్యార్థులు ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. వెంటనే పరీక్షను ఉదయం సమయానికి మార్చాలని విన్నవించారు. సంఘ ప్రతినిధులు నిత్యానందం అరుణ్, మధు, ధర్మరాజు, శ్రీనివాస్, నాగరాజు, కిరణ్ ఉన్నారు.

నగరంలో ఉగాది సందడి



నగరంలోని మార్కెట్‌లో సోమవారం ఉగాది సందడి నెలకొంది. పండుగ సందర్భంగా నగర ప్రజలు మామిడి ఆకులు, కొత్త కుండలు, పూల కొనుగోలు కోసం మార్కెట్‌కు తరలివచ్చారు. దీంతో నగరంలోని ప్రధాన ప్రాంతాలు క్రయవిక్రయాలతో కళకళలాడాయి. అలాగే నేడు తెలుగు నూతన సంవత్సరాది సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

– నిజామాబాద్ సిటీ



నగరంలో మామిడి కాయలు, ఆకులు విక్రయిస్తున్న మహిళలు



కొత్త కుండలను కొనుగోలు చేస్తున్న ప్రజలు

బడుగు, బలహీన వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం అండ

- నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి



మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి

నిజామాబాద్‌రూరల్: బడుగు, బలహీన వర్గాలకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. కంఠేశ్వర్ బైపాస్ రోడ్డులో గల రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఎన్‌ఎస్‌యూఐ సన్నాహాక సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం 100 రోజుల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి పాలన కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో 14 ఎంపీ సీట్లు గెలువబోతున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు.

మహిళల సాధికారిత ధ్యేయం..
– రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

మహిళల సాధికారితే ధ్యేయంగా పనిచేస్తామని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేర్కొన్నారు. ఎన్‌ఎస్‌యూఐ వలంటీర్లు అసెంబ్లీ ఎన్నికల్లో అత్యంత క్రియాశీలకంగా పనిచేశారని, ఎమ్మెల్సీ, రాష్ట్ర ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు బల్మూరి వెంకట్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ గెలుపులో ఎన్‌ఎస్‌యూఐ పాత్ర..
–ఎమ్మెల్సీ, రాష్ట్ర అధ్యక్షుడు, బల్మూరి వెంకట్

గత అసెంబ్లీ ఎన్నికల్లో, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్‌ఎస్‌యూఐ నాయకుల, కార్యకర్తల పాత్ర ఎంతో ఉంటుందని ఎమ్మెల్సీ, రాష్ట్ర ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు బల్మూరి వెంకట్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తనపై నమ్మకం ఉంచి ఎమ్మెల్సీగా బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వివిధ కార్పొరేషన్ చైర్మన్లు తాహెర్‌బిన్‌హందాన్, ఈరవత్రి అనిల్, పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, నాయకులు ముప్ప గంగారెడ్డి, మునిపల్లి సాయిరెడ్డి, ఆగ్గుభోజన్న, రేవతి, చందన, విపుల్‌గౌడ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

ధర్పల్లి మండల కేంద్రంలో..

ధర్పల్లి: మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, రైతన్నల కోసం ఎన్నో ప్రాజెక్టులు కట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. మాజీ ఎంపీ కవిత పైన వ్యతిరేకతతో రైతులు అర్వింద్‌ను గెలిపించారే తప్ప మరొకటి లేదని అన్నారు. తను ఎంపీగా గెలిస్తే గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటుతో పాటు గల్ఫ్ బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రూరల్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, పీసీసీ ప్రధాన కార్యదర్శి నాగేష్ రెడ్డి, అరికెల నర్సారెడ్డి, శేఖర్ గౌడ్, ముప్పా గంగారెడ్డి, భాస్కర్ రెడ్డి, మనోహర్, ఆర్మూర్ బాలరాజ్ , గోర్త రాజేందర్, ఇమ్మడి గోపి పాల్గొన్నారు.

సంక్షిప్తం

తెలంగాణ ఎన్నికల ప్రభారీకి సన్మానం



సుభాష్‌నగర్: నగరంలోని బీజేపీ కార్యాలయంలో సోమవారం తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల ప్రభారీ, కర్నాటక ఎమ్మెల్యే అభయ్ పాటిల్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్‌ను అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సన్మానించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండల కేంద్రానికి చెందిన క్యాతం సాయిలు కూతురు కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. దీంతో సోమవారం బాధిత కుటుంబానికి కెంపు అశోక్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అశోక్ రూ.11,000 ఆర్థికసాయాన్ని అందజేశారు. ఎంపీటీసీ చిత్తరి ముత్యం, నాయకులు, గ్రామస్తులు చిన్నయ్య, లక్ష్మీనర్సయ్య, సాయిలు, నర్సయ్య, సాయిరాం పాల్గొన్నారు.

సెక్టోరల్ అధికారి పదవి పొడిగింపు సరికాదు

నిజామాబాద్‌అర్బన్: సెక్టోరల్ అధికారి పదవి పొడిగింపు ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని టీఎస్ యూటీఎఫ్, టీపీటీఎఫ్, డీటీఎఫ్ సంఘాలు ఒక ప్రకటనలో డిమాండ్ చేశాయి. మరో సంవత్సరం కొనసాగించేవిధంగా జిల్లా విద్యాశాఖ అధికారి, రాష్ట్ర సర్వశిక్ష ప్రాజెక్ట్ ఆఫీసర్, హైదరాబాద్‌కు పంపిన ప్రతిపాదనలు అమలు చేయకుండా ఆమె స్థానంలో మరొకరిని నియామకం చేయాలని కోరారు. ఈమేరకు ఉపాధ్యాయ సంఘాల పక్షాన లేఖ రాశామని తెలిపారు.

ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడికి సన్మానం

ఖలీల్‌వాడి: నగరానికి విచ్చేసిన ఎమ్మెల్సీ, ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్ సోమవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విపుల్ గౌడ్ నివాసంలో తేనేటి విందులో పాల్గొన్నారు. అనంతరం విపుల్‌గౌడ్ కుటుంబసభ్యులతో కలిసి వెంకట్‌ని సన్మానించారు.

సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ

ఇందల్వాయి: మహారాష్ట్రలో ఇటీవల జరిగిన జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ సబ్ జూనియర్ పోటీల్లో ఇందల్వాయి ఏకలవ్య పాఠశాల విద్యార్థిని సోని పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు పీఈటీ సుష్మ తెలిపారు. ఈసందర్భంగా సోనిని సోమవారం ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆర్థికసాయం అందజేత




ఇందల్వాయి: సిర్నాపల్లి గ్రామానికి చెందిన ఓ నిందితురాలు భర్తను చంపి జీవిత ఖైదు అనుభవిస్తుంది. నిందితురాలి ముగ్గురు పిల్లలకు సోమవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ తరపున రూ. 3లక్షల ఆర్థిక సహాయాన్ని సీనియర్ లీగల్ జడ్జి పద్మావతి అందజేశారు. సూపరింటెండెంట్ పురుషోత్తమ్, రిటైర్డ్ ఏఎస్‌ఐ జీవన్‌రావు, సిర్నాపల్లి మాజీ సర్పంచ్ తేలు విజయ్ పాల్గొన్నారు.

ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం



నిజామాబాద్‌రూరల్: మండలంలోని ముబారక్‌నగర్ యూనిట్–1కు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం సోమవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ రవీందర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. అలాగే కేశాపూర్‌లోఎన్‌ఎస్‌ఎస్ శిబిరం ముగిసింది. అధికారులు రమేష్, రవీందర్‌రావు, సుజాత, గ్రామపెద్దలు రాజారెడ్డి, గంగారెడ్డి, సుదర్శన్‌రెడ్డి ఉన్నారు.

ఘనంగా మెహర్ బాబా సహవాస్



నిజామాబాద్ సిటీ: నగరంలోని అవతార్ మెహర్ బాబా కేంద్రంలో సోమవారం మెహర్ బాబా సహవాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు ప్రత్యేకంగా బాబా భజనలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. కార్యక్రమ నిర్వాహకురాలు పుష్ప దేవి మెహర్, కాశీనాథ్ పవర్, కార్యదర్శి జనార్దన్, ముఖ్య ప్రచార కర్త మెహర్ ధర్మేంద్ర మెహర్, ఆనంద్, గౌతమ్, బాబా ప్రేమికులు పాల్గొన్నారు.

సమాచారం..

10న శంఖనాద్ సభ

సుభాష్‌నగర్: నగరంలోని వినాయక్‌నగర్ సిద్ధి వినాయక్ మున్నూరుకాపు కల్యాణ మండపంలో ఈనెల 10న శంఖానాథ్ సభ ఏర్పాటు చేసినట్లు బీజేపీ ఐటీ విభాగం ప్రతినిధి ఆశిష్ ఒక ప్రకటనలో తెలిపారు. సభకు ముఖ్య అతిథులుగా బీజేపీ ఎంపీ అభ్యర్థి అర్వింద్ ధర్మపురి, నిజామాబాద్ అర్బన్, ఆర్మూర్ ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్ రెడ్డి, బీజేపీ గోవా ఐటీ, సోషల్ మీడియా, డేటా టీం అధికార ప్రతినిధి గిరిరాజ్ హాజరు కానున్నారని పేర్కొన్నారు.

25 నుంచి వేసవి శిక్షణ తరగతులు

నిజామాబాద్ సిటీ: రామకృష్ణ సేవా సమితి నిజామాబాద్ ఆధ్వర్యంలో ఈ నెల 25నుంచి వివేకానంద సంస్కార వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం కానుందని సమితి అధ్యక్షుడు సాయిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. గంగాస్థాన్ ఫేజ్ 2 రామకృష్ణ ధ్యాన మందిరంలో ప్రతిరోజు ఉదయం 7.30 నుంచి మధ్యాహ్నం 12.30గం. వరకు శిక్షణ తరగతులు జరుగుతాయని తెలిపారు. 10ఏళ్ల నుంచి 15ఏళ్ల లోపు బాలబాలికలు అర్హులని, పరిమిత సంఖ్యలో ప్రవేశాలు ఉంటాయన్నారు. ప్రార్థన, దేశభక్తి, సంస్కృతి, సంగీతము, జనరల్ ఇంగ్లీష్, డ్రాయింగ్ అండ్ క్రాఫ్ట్, చేతిరాత, యోగా, కర్రసాములో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. ఆసక్తి గలవారు తమ పేర్లను రామకృష్ణ ధ్యాన మందిరంలో నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 6302541145, 7382164928, 9573390526ను సంప్రదించాలన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ గ్రామానికి చెందిన సుమారు 50 మంది బీఆర్‌ఎస్ కార్యకర్తలు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ నాయకులు కంచెట్టి గంగాదర్, పాలసాని శ్రీనివాస్, డాక్టర్ షాదుల్లా, రామకృష్ణ, శక్కరికొండ సాగర్, గంగి భూపతి, గణేష్, సాయిలు, రవి, కృష్ణతేజ, బండి సాయిలు, వడ్ల జనార్ధన్, చౌకి హన్మంతు, హరీష్, కిషన్, సాయిలు, గంగాధర్, జనార్ధన్, సతీష్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఇందల్వాయి: మండలంలోని గౌరారం, లింగాపూర్ గ్రామాలకు చెందిన 25 మంది బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే భూపతిరెడ్డి పార్టీ కండువాలు కప్పి, కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఉప సర్పంచ్ పల్లికొండ గంగాధర్, నరేష్, విజయ్ తదితరులు ఉన్నారు.

'కవి సమ్మేళనాలు ఉగాది సంప్రదాయం'



కవులను సన్మానిస్తున్న రచయితల సంఘం ప్రతినిధులు

నిజామాబాద్ సిటీ: పచ్చడి సేవించడం, కవి సమ్మేళనాలు ఉగాది సంప్రదాయాలని అవి నిరంతరం వర్ధిల్లాలని కవి పంచరెడ్డి లక్ష్మణ్ అన్నారు. నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో సోమవారం హరిదా రచయితల సంఘం, తెలంగాణ రచయితల సంఘం, ఇందూరు యువత సాహిత్య సాంస్కృతిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 'ఉగాది కోకిలల ధూం ధాం' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉగాదిని మించిన విప్లవం లేదని, శిశిరాన్ని వసంతంగా మార్చి ఉగాది మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందని ఆయన అన్నారు. హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు నరాల సుధాకర్, ఇందురు యువత అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు మాట్లాడారు. అనంతరం నిర్వహించిన కవి సమ్మేళనంలో పలువురు కవులు తమ కవితలను వినిపించి అలరించారు. కవితా పఠనం చేసిన 40 మంది కవులు, కవయిత్రులను ఉగాది పురస్కారాలతో ఘనంగా సన్మానించారు.

ఎంపీగా గెలిపిస్తే సేవకుడిగా పనిచేస్తా

- అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్
- నిజామాబాద్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



ధర్పల్లిలో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

ధర్పల్లి: జిల్లా ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయని, తనను ఎంపీగా గెలిపిస్తే ఐదేళ్లు సేవకుడిగా పని చేస్తానని నిజామాబాద్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్లో సోమవారం మండల బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి మాట్లాడుతూ.. అమలుకాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను నమ్మించి మోసం చేశారని పేర్కొన్నారు. ఎంపీ అర్వింద్, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి ఐదేళ్ల కాలంలో ఏ ఒక్క గ్రామానికి నిధులు కేటాయించి అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని విమర్శించారు. మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, జెడ్పీటీసీ జగన్, ఎంపీపీ సారిక హనుమంతురెడ్డి, నాయకులు మహిపాల్ యాదవ్, కిషోర్ రెడ్డి, చిన్నారెడ్డి, ధరావత్ గోపాల్, కోతిశేఖర్, గంగాధర్ ఉన్నారు.

ఇందల్వాయి మండల కేంద్రంలో..

ఇందల్వాయి: మండలకేంద్రంలో సోమవారం బీఆర్‌ఎస్ లోక్‌సభ ఎన్నికల సన్నాహక సమావేశంనిర్వహించారు. పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ సమావేశానికి హాజరై, మాట్లాడారు. ప్రజలు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మాటలు నమ్మవద్దని అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి ఓట్లు వేసి తనని గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీలు సుమన రెడ్డి, ఎంపీపీ రమేష్ నాయక్, దాసు, వైస్ ఎంపీపీ అంజయ్య పాల్గొన్నారు.

ఇంటింటా వేదధర్మ ప్రచారం



నిజామాబాద్ సిటీ: భారత్ స్వాభిమాన్ ట్రస్ట్, పతంజలి యోగా సమితి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటా పారివారిక సత్సంగం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అంబిల్‌పూర్ విశ్వనాథ్–సరిత దంపతుల నివాసం(న్యాల్‌కల్‌రోడ్డు)లో యజ్ఞం నిర్వహించారు. అనంతరం మండాళ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో వేద, ధర్మ ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం యజ్ఞ దంపతులను న్మానించి భగవద్గీతను అందజేశారు. సేర్ల దయానంద్, వేదమిత్ర, కొత్తూరు పద్మ సూర్యవంశీ, విజయ్‌కుమార్, యోగ బుచ్చన్న, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఇఫ్తార్ విందు



నిజామాబాద్ నాగారం: నగరంలోని ధర్మపురిల్స్ డ్రైవర్స్ కాలనీలో సోమవారం బీఆర్‌ఎస్ పార్టీ, అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్రెడ్డి, ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, నాయకులు సిర్ప రాజు, ఫయాజ్, నవీద్ ఇక్బాల్, ఇమ్రాన్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,200	వెండి (కిలో)	83,500
22 క్యారెట్స్	66,600	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	30	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	30	50	దోసకాయ	15	30
దొండకాయ	20	40	ఆలుగడ్డ	16	30
బీర్నిసుకాయ	30	60	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	30	50
వంకాయ	40	60	బీట్‌రూట్	20	40
పాలకూర	15	30	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సేడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు) - 10.25, 1.30, 4.35, 7.40, 10.45
స్క్రీన్-2	టిల్లు స్క్వేర్ (తెలుగు) - 10.45, 1.40, 4.40, 10.30, గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (తెలుగు) 7.45
స్క్రీన్-3	భరత నాట్యం (తెలుగు) - 1.40, టిల్లు స్క్వేర్ (తెలుగు) - 4.40, మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)- 7.30, 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు) - 11.45, 3.10, 6.35, 10.00
స్క్రీన్-2	గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (3డీ-తెలుగు) - 11.20, 2.00, గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (3డీ-ఇంగ్లీష్) - 4.40, 7.20, 10.00
స్క్రీన్-3	టిల్లు స్క్వేర్ (తెలుగు) - 10.30, 1.30, 7.40, 10.40, భరత నాట్యం (తెలుగు) - 4.55
స్క్రీన్-4	క్రూ (తెలుగు) - 10.30, 1.20, 7.35, ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు) - 4.10, భరత నాట్యం (తెలుగు) - 10.25
దేవి	టిల్లు స్క్వేర్ (తెలుగు)
నటరాజ్	ప్రాజెక్టు జెడ్(తెలుగు)
లలితామహల్	ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు)
విజయ్	మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)